# ఆంధ్రప్రదేశ్
# అభివృద్ధి అసమానతలు





సి. సాంబిరెడ్డి,
కె. జోజయ్య,
యన్. వేణుగోపాలరావు,
ఐ. నరసయ్య



సుందరయ్య విజ్ఞాన కేంద్రం

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అసమానతలు

సి. సాంబిరెడ్డి, కె. జోజయ్య,
యన్. వేణుగోపాలరావు, ఐ. నరసయ్య

# ఆంధ్రప్రదేశ్
# అభివృద్ధి అసమానతలు


సి.సాంబిరెడ్డి

కె.జోజయ్య

యన్. వేణుగోపాలరావు

ఐ.నరసయ్య



సుందరయ్య విజ్ఞాన కేంద్రం

1-8-1/బి/25/ఎ, బాగ్‌లింగంపల్లి,

హైదరాబాద్-44. ఫోన్ : 040 - 27667543

64707

ప్రచురణ సంఖ్య : 1216

ప్రథమ ముద్రణ : అక్టోబర్, 2011

ద్వితీయ ముద్రణ : అక్టోబర్, 2013

వెల : చీ 40

ప్రతులకు

**ప్రజాశక్తి బుక్‌హౌస్**

**1-1-187/1/2, చిక్కడపల్లి, హైదరాబాద్ - 20. ఫోన్ : 27608107**

బ్రాంచీలు

**హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,**

**హన్మకొండ, నల్గొండ, గుంటూరు, ఒంగోలు**

ముద్రణ

**ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్**

# విషయసూచిక


ఉపోద్ఘాతము ........................................ 6

అనుసరించిన పద్ధతి ........................................ 8

I . జిల్లాలు - అభివృద్ధిలో అంతరాలు ........................................ 11

II . ప్రాంతాలు - రంగాలవారీ పరిశీలన ........................................ 59

III . ప్రాంతాలు - సమగ్రాభివృద్ధిలో అంతరాలు ........................................ 71

IV. అనుబంధాలు ........................................ 81

# ఉపోద్ఘాతము

## నేపథ్యం

స్వాతంత్ర్యానంతరం 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా 13 జిల్లాలతో (శ్రీకాకుళం, విజయనగరం,* విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం,* నెల్లూరు,చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం) కూడిన ఆంధ్రరాష్ట్రం ఏర్పడే వరకూ కోస్తా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలు మద్రాసు రాష్ట్రంలో భాగంగా వుండేవి. 1948 సెప్టెంబర్ నుండి 1956 వరకు తెలంగాణా ప్రాంతం అవిభక్త హైదరాబాద్ రాష్ట్రంలో భాగంగా వుండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా 1956 నవంబర్1న హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణా జిల్లాలను ఆంధ్రరాష్ట్రంతో కలిపి హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగింది.

## ప్రారంభంలోనే అంతరాలు

మద్రాసు రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల కంటె తెలుగు మాట్లాడే కోస్తాప్రాంతం కొంతవరకు, రాయలసీమ మొత్తంగా వెనకబడి వుండేవి. నైజాము సంస్థానంలో అత్యంత వెనకబడ్డ ప్రాంతం తెలంగాణా. ఈ మూడు వెనకబడ్డ ప్రాంతాల కలయికతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. ఆ విధంగా, రాష్ట్రం ఏర్పడే నాటికే చుట్టూ వున్న రాష్ట్రాల కంటె యిది బాగా వెనకబడి వుండేది. మూడు వెనకబడ్డ ప్రాంతాలతో రాష్ట్రం ఏర్పడినా, యీ మూడు ప్రాంతాల మధ్య కూడా ప్రారంభంలోనే హెచ్చు తగ్గులు వుండేవి. బ్రిటిష్ పాలకుల కాలంలోనే రాష్ట్రంలోని ప్రధానమైన కృష్ణా, గోదావరి, పెన్నా నదులపైన ఆనకట్టలు నిర్మించారు. కృష్ణా, ఉభయ గోదావరి, గుంటూరు మరియు నెల్లూరు జిల్లాలలో కొంత మేరకు సాగునీటి వసతి ఏర్పడింది. ఇది డెల్టా ప్రాంతమైనందున, నల్లరేగడి భూములు విస్తారంగా వున్నందున 1000 మి.మీ సాధారణ వర్షపాతంగల ప్రాంతమైనందున, యీ ప్రాంతం వ్యవసాయానికి అనుకూలంగా మారింది. దానికితోడు చిన్న చిన్న ప్రాంతాలు మినహా మిగతా కోస్తా, రాయలసీమ ప్రాంతాలల్లో బ్రిటిషు వాళ్లు అమలు జరిపిన "రైత్వారీ" పద్ధతి, భూమిలో స్వంత ఆస్థిని సృష్టించింది. కౌలు సేద్యం కంటె స్వంత సేద్యం వ్యవసాయంలో ఆసక్తిని పెంచింది. అది అభివృద్ధికి నాందీ వాచకం పలికింది.

* విజయనగరం, ప్రకాశం జిల్లాలు తరువాత ఏర్పడ్డాయి.

కాని 1000 మి.మీ.ల పైగా వర్షపాతమున్నప్పటికీ, మిగతా అనుకూలతలు లేక, ముఖ్యంగా సాగుభూమి తగినంత లేక ఉత్తర కోస్తా ప్రాంతం మొదటి నుండీ వెనుకబాటులోనే వుంది. అట్లాగే రాయలసీమ మొదటి నుండి కరువు పీడిత ప్రాంతం. అక్కడ సాధారణ సగటు వర్షపాతం 714 మి.మీ మాత్రమే. ఏవో కొద్దిగా చెరువులు మినహా ఏ సాగునీటి వసతి లేక యీ ప్రాంతమంతా కరువు కాటకాలకు నిలయంగా మారింది.

నిజాంసాగర్ ప్రాజెక్టు, కొద్దిగా చెరువులు మినహా తెలంగాణాలో ఏ యితర సాగునీటి వసతి వుండేది కాదు. ఉత్తరాన వ్యాపించి వున్న బొగ్గుగనులు కూడా యీ ప్రాంతపు వెనకబాటుతనాన్ని పోగొట్టలేకపోయాయి. అన్నింటినీ మించి 1948 వరకు కొనసాగిన నైజాము ఫ్యూడల్ పాలన యీ ప్రాంతపు అభివృద్ధికి ఒక గుదిబండగా మారింది. రైత్వారీ పద్ధతి అమలు జరిగిన ప్రాంతాలలో మాదిరిగా నైజాంనవాబు, అతని బంధు వర్గానికి మినహా మరెవరికీ స్వంత భూములు వుండేవి కాదు. మధ్యదళారులైన జమీందార్లు, జాగీర్దారుల దోపిడీతో బిక్కచిక్కిన కౌలు రైతులు సేద్యం చేస్తూ వుండేవారు. ఉత్తర తెలంగాణా జిల్లాలలో మంచి వర్షపాతమున్నా పెద్దగా అది కూడా అక్కరకు రాలేదు. అందువల్ల తెలంగాణాలో అత్యధిక భాగం యెదుగు, బొదుగులేని వ్యవసాయంగా నిలిచిపోయింది. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడేనాటికి దక్షిణకోస్తా జిల్లాల కంటె తెలంగాణా, రాయలసీమ, ఉత్తర కోస్తా ప్రాంతాలు వెనకబడే వున్నాయి.

రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఏదో ఒక ప్రాంతంలో వేర్పాటువాద ఉద్యమాలు తలెత్తుతూనే వున్నాయి. అవి ప్రతి ప్రాంతం యొక్క వెనకబాటుకు యితర ప్రాంతాలు కారణమని చెబుతూవచ్చాయి. 1969లో ప్రత్యేక తెలంగాణా ఉద్యమం, 1972లో జై ఆంధ్రా ఉద్యమం, 80వ దశకంలో ప్రత్యేక రాయలసీమ ఉద్యమం, యిప్పుడు మరలా కొన్ని సంవత్సరాలుగా ప్రత్యేక తెలంగాణా ఉద్యమం జరుగుతూ వుంది. దానికి తోడు సరళీకరణ విధానాలు అమలు జరపడం ప్రారంభమయ్యాక అసమాన అభివృద్ధిలో వాటి పాత్రను కూడా కాదనలేము. ఆ నేపధ్యంలో ప్రాంతీయ అసమానతల గురించి అధ్యయనం చేయవలసిన అవసరం వుందని సుందరయ్య విజ్ఞాన కేంద్రం, జనవిజ్ఞానవేదిక భావించి యీ కార్యక్రమాన్ని చేపట్టాయి. మూడు కాలాల్లో (1986-88, 1996-98, 2006-08) ప్రాంతీయ అసమానతలను అధ్యయనం చేయడానికి ప్రభుత్వ సమాచారం (SECONDARY DATA) ఉపయోగపడింది.

ప్రధానంగా 1986 నుండి 2008 వరకు డైరక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్, హైదరాబాద్ వారు ప్రచురించిన వార్షిక నివేదికలు (స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్స్, హాండ్ బుక్స్, గ్లిమ్‌సెస్ ఆఫ్ ది డిస్ట్రిక్ట్సులు) వుపయోగపడ్డాయి.

# అనుసరించిన పద్ధతి

2001-02లో కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రవేత్త ప్రొ॥నంజుండప్ప నాయకత్వంలో ఏర్పాటు చేసిన "హైపవర్ కమిటి" కర్నాటక రాష్ట్రంలో ప్రాంతీయ అసమానతలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించింది. ఆ అధ్యయనంలో ఆ కమిటి సమగ్ర సంయోజిత అభివృద్ధి సూచిక (Comprehensive Composite Development Index, C.C.D.I.) లను లెక్కించడానికి ఉపయోగించిన పద్ధతిని, వారి విశ్లేషణా విధానాన్ని ప్రస్తుత అధ్యయనంలో అనుసరించడం జరిగింది.

అభివృద్ధి లేక వెనకబాటుతనాన్ని నిర్ణయించడానికి వ్యవసాయం, పరిశ్రమలు, ఆర్థిక మౌలిక వసతులు (Economic infrastructure), సామాజిక మౌలిక వసతులు (Social Infrastructure) జనాభా (Demography) రంగాలకు సంబంధించిన 25 కొలమానాలతో (అనుబంధం) ఆయా రంగాల అభివృద్ధి సూచికలను ప్రతి జిల్లాకు, మూడు కాలాలకు లెక్కించటం జరిగింది. ఈ సూచికలు ఆయా రంగాల అభివృద్ధిని మాత్రమే సూచిస్తాయి. మొత్తం అభివృద్ధి గురించి తెలుసుకోవాలంటే పై ఐదు రంగాల వుమ్మడి ప్రభావాన్ని లెక్కించాలి. ఇది జిల్లా సమగ్ర అభివృద్ధిని గురించి తెలియజేస్తుంది. దీనిని జిల్లా సమగ్ర సంయోజిత అభివృద్ధి సూచిక (Comprehensive Composite Development Index, CCDI) అందాము. ప్రతి జిల్లాకు, ప్రతి కాలానికి సమగ్ర సంయోజిత అభివృద్ధి సూచికలను లెక్కించి వాటిని అవరోహణ క్రమంలో యివ్వడం జరిగింది. (అనుబంధం చూడండి)

23 జిల్లాల సమగ్ర సంయోజిత అభివృద్ధి సూచిక (సి.సి.డి.ఐ)ల విలువల యొక్క సగటును లెక్కించటం జరిగింది. ఆ సగటు విలువ కంటె యెక్కువ సి.సి.డి.ఐ.

విలువలు గల జిల్లాలు మొదటిస్థాయి జిల్లాలుగా పరిగణించబడ్డాయి. సగటు సి.సి.డి.ఐ. విలువ కంటె తక్కువ సి.సి.డి.ఐ. విలువలు గల జిల్లాలను సి.సి.డి.ఐ. విలువల ఆధారంగా మూడు భాగాలుగా విభజించి, వాటిని 2వ స్థాయి, మూడవస్థాయి, నాలుగవస్థాయి జిల్లాలుగా పేర్కొనడం జరిగింది.

సగటు సి.సి.డి.ఐ. విలువకు, కనిష్ట సి.సి.డి.ఐ. విలువకు మధ్య గల తేడాను మూడు సమానభాగాలుగా విభజించి ఒక్కొక్క భాగాన్ని $x$ అనుకుంటే

$$x = \frac{\text{సి.సి.డి.ఐ. సగటు విలువ} - \text{సి.సి.డి.ఐ. కనిష్ట విలువ}}{3}$$

సి.సి.డి.ఐ. సగటు విలువకు, (సి.సి.డి.ఐ. సగటు విలువ – $x$) కు మధ్య సి.సి.డి.ఐ విలువలుగల జిల్లాలు 2వ స్థాయి జల్లాలుగాను, (సి.సి.డి.ఐ. సగటు విలువ –$x$) కు (సి.సి.డి.ఐ. సగటు విలువ –2$x$) కు మధ్య సి.సి.డి.ఐ. విలువలుగల జిల్లాలు 3వ స్థాయి జిల్లాలుగాను, మిగిలిన జిల్లాలు 4వ స్థాయి జిల్లాలుగాను పరిగణించబడ్డాయి.

## సమగ్రాభివృద్ధి - జిల్లాల స్థాయి

ఈ విధంగా 5 రంగాలకు, మూడు కాలాలకు (1986–88, 1996–98, 2006–08) సంబంధించి 23 జిల్లాల అభివృద్ధి స్థాయిని నిర్ణయించడం జరిగింది. (అనుబంధం) జిల్లాల అభివృద్ధిని అంచనా వేయటానికి మౌలిక వసతులకు (Infrastrucuture) సంబంధించిన కొలమానాలే ఎక్కువగా వాడబడ్డాయి.

## సమగ్ర సంయోజిత అభివృద్ధి - జిల్లాల స్థాయి

| సంవత్సరం | మొదటి స్థాయిలో వున్న జిల్లాలు | రెండవ స్థాయిలో వున్న జిల్లాలు | మూడవ స్థాయిలో వున్న జిల్లాలు | నాలుగవ స్థాయిలో వున్న జిల్లాలు |
|---|---|---|---|---|
| 1986-88 | విజయనగరం<br>రంగారెడ్డి<br>కృష్ణా<br>పశ్చిమగోదావరి<br>తూర్పుగోదావరి<br>విశాఖపట్నం<br>నిజామాబాద్ | హైదరాబాద్<br>గుంటూరు<br>చిత్తూరు | నెల్లూరు<br>వరంగల్<br>మెదక్<br>కర్నూలు<br>కరీంనగర్<br>ఖమ్మం<br>అనంతపురం<br>ప్రకాశం<br>నల్గొండ<br>శ్రీకాకుళం | కడప<br>మహబూబ్‌నగర్<br>ఆదిలాబాద్ |
| 1996-98 | రంగారెడ్డి<br>కృష్ణా<br>పశ్చిమగోదావరి<br>నెల్లూరు<br>హైదరాబాద్<br>చిత్తూరు<br>నిజామాబాద్<br>తూర్పుగోదావరి<br>మెదక్<br>విశాఖపట్టణం<br>గుంటూరు | కర్నూలు<br>నల్గొండ<br>కడప<br>కరీంనగర్ | ఖమ్మం<br>ప్రకాశం<br>వరంగల్<br>అనంతపురం<br>శ్రీకాకుళం | విజయనగరం<br>మహబూబ్‌నగర్<br>ఆదిలాబాద్ |
| 2006-08 | రంగారెడ్డి<br>హైదరాబాద్<br>పశ్చిమగోదావరి<br>నెల్లూరు<br>విశాఖపట్టణం<br>నిజామాబాద్<br>కృష్ణా<br>చిత్తూరు<br>తూర్పుగోదావరి<br>గుంటూరు<br>మెదక్ | నల్గొండ<br>కరీంనగర్<br>ఖమ్మం | వరంగల్<br>కడప<br>ప్రకాశం<br>శ్రీకాకుళం<br>విజయనగరం | కర్నూలు<br>అనంతపురం<br>ఆదిలాబాద్<br>మహబూబ్‌నగర్ |

# I. జిల్లాలు - అభివృద్ధిలో అంతరాలు

2006-08కి సంబంధించిన జిల్లాల సమగ్ర సంయోజిత అభివృద్ధి సూచికల విలువల ఆధారంగా పరిశీలిస్తే రాష్ట్రంలో అత్యంత అభివృద్ధి చెందిన జిల్లాగా రంగారెడ్డి, అత్యంత వెనకబడిన జిల్లాగా మహబూబ్‌నగర్ నిలిచాయి.

## జిల్లాలు - అభివృద్ధి స్థాయి

**సి.సి.డి.ఐ. రాష్ట్ర సగటు = 0.35004**

| ర్యాంకు | జిల్లా | సిసిడిఐ (2006-08) |
|---|---|---|
| | మొదటి స్థాయిలో వున్న జిల్లాలు | |
| 1. | రంగారెడ్డి | 0.52390 |
| 2. | హైదరాబాద్ | 0.46220 |
| 3. | పశ్చిమగోదావరి | 0.43199 |
| 4. | నెల్లూరు | 0.41786 |
| 5. | విశాఖపట్నం | 0.40665 |
| 6. | నిజామాబాద్ | 0.40626 |
| 7. | కృష్ణా | 0.40598 |
| 8. | చిత్తూరు | 0.39322 |
| 9. | తూర్పుగోదావరి | 0.39034 |
| 10. | గుంటూరు | 0.36487 |
| 11. | మెదక్ | 0.36049 |
| | రెండవ స్థాయిలో వున్న జిల్లాలు | |
| 12. | నల్గొండ | 0.34007 |
| 13. | కరీంనగర్ | 0.33024 |
| 14. | ఖమ్మం | 0.32541 |
| | మూడవ స్థాయిలో వున్న జిల్లాలు | |
| 15. | వరంగల్ | 0.30652 |
| 16. | కడప | 0.29885 |
| 17. | ప్రకాశం | 0.29668 |
| 18. | శ్రీకాకుళం | 0.29582 |
| 19. | విజయనగరం | 0.28377 |
| | నాల్గవ స్థాయిలో వున్న జిల్లాలు | |
| 20. | కర్నూలు | 0.27660 |
| 21. | అనంతపురం | 0.25020 |
| 22. | ఆదిలాబాద్ | 0.24250 |
| 23. | మహబూబ్‌నగర్ | 0.24058 |

1986-88 నుండి 2006-08 వరకు గడచిన 20 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సాపేక్షంగా 11 జిల్లాలను సమగ్ర సంయోజిత అభివృద్ధి సూచిక (సి.సి.డి.ఐ.) పరంగా మొదటి స్థాయికి చేర్చింది. అందులో వ్యవసాయకంగా గణనీయమైన అభివృద్ధి సాధించిన దక్షిణ కోస్తాలోని పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కృష్ణా, నెల్లూరు, గుంటూరు జిల్లాలు; పారిశ్రామిక, వాణిజ్య, మౌలిక సదుపాయాల రంగాల్లో మంచి అభివృద్ధి సాధించిన దక్షిణ తెలంగాణాలోని హైదరాబాద్, దాని చుట్టూ వున్న రంగారెడ్డి, దానిని ఆనుకొని వున్న మెదక్ జిల్లాలు, వుత్తర కోస్తాలో వున్న విశాఖపట్నం జిల్లా వున్నాయి. వాటికి తోడు వుత్తర తెలంగాణాలో వ్యవసాయం, బీడీ రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించిన నిజామాబాద్ జిల్లా, రాయలసీమలో వ్యవసాయంతో పాటు ఆర్థిక మౌలిక వసతులు, సామాజిక మౌలిక వసతుల రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించిన చిత్తూరు జిల్లా కూడా వున్నాయి.

ఈ 20 సంవత్సరాల కాలంలో, మొదటి స్థాయికి చెందిన జిల్లాల జాబితాలో చోటు సంపాదించలేకపోయినా ప్రగతి బాటలో పయనిస్తున్న జిల్లాలలో మొదటి కోవలో నల్గొండ జిల్లా నిలుస్తుంది. కరీంనగర్ జిల్లా రెండవ స్థానంలోను, ఖమ్మం జిల్లా మూడవ స్థానంలోను వుంటాయి.

ఈ కాలంలో తిరోగమించిన జిల్లాలలో మొట్టమొదటిగా చెప్పుకోవలసింది కర్నూలు జిల్లా. అది 12వ స్థానం (రెండవస్థాయి) నుండి 20వ స్థానానికి (నాల్గవస్థాయి) దిగజారింది. తరువాత కడప జిల్లా. అది 11వ స్థానం నుండి 16వ స్థానానికి పడిపోయింది. అనంతపురం జిల్లా తిరోగమిస్తున్న జిల్లాలలో మూడవస్థానంలో వుంది. అది 17వ స్థానం (మూడవ స్థాయి) నుండి 21వ స్థానానికి (నాల్గవస్థాయి) పడిపోయింది. తెలంగాణాలో మూడు జిల్లాలు పురోగమనంలో వుంటే, రాయలసీమలో మూడు జిల్లాలు తిరోగమనంలో వున్నాయి. నాల్గవ స్థానంలో వరంగల్ జిల్లా వుంది. అది 12వ స్థానం నుండి 15వ స్థానానికి పడిపోయింది. అయినా మూడవస్థాయిలోనే కొనసాగింది. (అనుబంధం)

కాని, ఈ కాలంలో వుత్తర కోస్తాలోని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు రెండు స్థానాల మేరకు పురోగమించగలిగాయి. అంటే, శ్రీకాకుళం 20వ స్థానం నుండి 18వ స్థానానికి, విజయనగరం 21వ స్థానం నుండి 19వ స్థానానికి పురోగమించాయి. కాబట్టే అవి కట్టకడపటిస్థాయి, అంటే నాల్గవ స్థాయిలో పడకుండా తప్పించుకొని మూడవస్థాయిలో చివరన కొనసాగుతున్నాయి.

అభివృద్ధి చెందిన జిల్లాలు అన్ని ప్రాంతాల్లో వున్నా అట్టడుగున వున్న జిల్లాలు మాత్రం రాయలసీమ, తెలంగాణాలలోనే వున్నాయి. మొత్తంమీద సమగ్రాభివృద్ధి పరంగా రాష్ట్రంలో మొదటి రెండు జిల్లాలు (రంగారెడ్డి, హైదరాబాద్), చివరి రెండు జిల్లాలు (అదిలాబాద్, మహబూబ్‌నగర్) తెలంగాణాలోనే వున్నాయి.

ఇప్పుడు మొత్తం జిల్లాలను వివరంగా పరిశీలిద్దాము.

## 1. మొదటి స్థాయి జిల్లాలు : 2006 - 08 నాటి పరిస్థితి

అభివృద్ధిలో మొదటిస్థాయికి చెందిన జిల్లాలు 11. అవి వరుసగా– 1) రంగారెడ్డి, 2) హైదరాబాద్, 3) పశ్చిమగోదావరి, 4) నెల్లూరు, 5) విశాఖపట్టణం, 6) నిజామాబాద్, 7) కృష్ణా,8) చిత్తూరు, 9) తూర్పుగోదావరి, 10) గుంటూరు, 11) మెదక్.

### 1. రంగారెడ్డి : మండలాలు : 37 సి.సి.డి.ఐ. : 0.52390

అభివృద్ధిలో సాపేక్షంగా మొదటిస్థాయిలోను, మొదటిస్థానంలోను వున్న యీ జిల్లా యొక్క సమగ్ర సంయోజిత అభివృద్ధి సూచిక (సిసిడిఐ) విలువ 0.52390. ఇది మొత్తం ఐదు రంగాల వుమ్మడి ప్రభావాన్ని వ్యక్తపరుస్తున్నది. రాష్ట్రంలోని 23 జిల్లాలలో వ్యవసాయకంగా యిది నాలుగో స్థానంలో వుంటే, పారిశ్రామికంగా మొదటి స్థానం, ఆర్థిక మౌలిక వసతుల రంగంలో రెండో స్థానం, సామాజిక మౌలిక వసతుల రంగంలో రెండో స్థానం, జనాభా పరంగా నాలుగో స్థానంలో ఉంది.

అలాగే వ్యవసాయ రంగంలో పంటల సాంద్రత, సాగునీటి వసతి, పంటల దిగుబడి వంటి కొలమానాల్లో రాష్ట్ర సగటు కంటే అత్యంత వెనకబడి వున్నప్పటికీ, పరపతి లభ్యత, యాంత్రీకరణల విషయంలో రాష్ట్ర సగటు కంటే నాలుగైదు రెట్లు యెక్కువగా వుంది. అలాగే పశు, పక్ష్య సంపద రీత్యా, పశువైద్య సేవల రీత్యా కూడా రాష్ట్ర సగటు కంటే 3–4రెట్లు ఎక్కువ వుండడం గమనించదగ్గ అంశం. సి.సి.డి.ఐ. పరంగా ఈ జిల్లా ప్రథమ స్థానంలో వుండడానికి కారణాలు : 1) పారిశ్రామికాభివృద్ధి, 2) కోళ్లపెంపకం, 3) పశువైద్యం, 4) యాంత్రీకరణ, 5) పరపతి, (6) ఆర్థిక మౌలిక వసతులు.

రంగారెడ్డి జిల్లాలో పారిశ్రామికరంగ కార్మికుల శాతం రాష్ట్ర సగటు కంటే చాలా ఎక్కువైనప్పటికీ 1996–98తో పోలిస్తే2006–08లో తగ్గింది. పారిశ్రామిక విద్యుత్ కనెక్షన్లు, ఉత్పాదక పెట్టుబడులు, వుత్పత్తి క్రమంలో చేరిన విలువ (Value added in

Production Process) ల విషయంలో రాష్ట్ర సగటు కంటే 3 – 4 రెట్లు ఎక్కువ వుండటం గమనించదగిన విషయం.

అలాగే ఆర్థిక మౌలిక వసతుల పరంగా వాహనాలు, రోడ్ల నిడివి, టెలిఫోను ఎక్స్ఛేంజీలు, రైల్వేస్టేషన్లు యీ జిల్లాలో రాష్ట్ర సగటు కంటే మూడు, నాలుగు రెట్లు అధికంగా వున్నాయి. వాణిజ్య బ్యాంకు శాఖలు మాత్రం తక్కువగా వున్నాయి.

సామాజిక మౌలిక వసతుల పరంగా, విద్యారంగంలో రాష్ట్ర సగటు కంటే యీ జిల్లా బాగా ముందున్నప్పటికీ, ఆరోగ్య రంగంలో, రాష్ట్ర సగటు కంటే దిగువనే వున్నది. అంతేకాదు యీ సామాజిక మౌలిక వసతుల రంగం పెరుగుతున్న జనాభా దామాషాలో పెరగటం లేదు. కొన్ని సందర్భాల్లో తిరోగమనం కూడా కనిపిస్తుంది.

జనాభా విషయంలో స్త్రీ, పురుష నిష్పత్తి పరంగా జిల్లా ప్రతికూలతలో (రాష్ట్ర సగటుతో పోల్చినప్పుడు తక్కువగా) వున్నప్పటికీ, వ్యవసాయేతర కార్మికులు, పట్టణీకరణ అంశాలకు సంబంధించి యీ జిల్లా రాష్ట్ర సగటు కంటే ముందే వున్నది.

**జిల్లా ప్రత్యేకతలు**

1. 13 మండలాల్లో స్త్రీ, పురుష నిష్పత్తి చాలా తక్కువ. అది 940 మాత్రమే.
2. జిల్లాలో పడావు భూములు చాలా యెక్కువ. అవి దాదాపు సాగులో వున్న భూమితో సమానంగా వున్నాయి. హైదరాబాద్ నగరం చుట్టూ చాలా హెచ్చుగా వున్నాయి.

**2. హైదరాబాద్ : మండలాలు :16 (వార్డులు కూడా వున్నాయి)** CCDI : **0.46220**

సమగ్ర సంయోజిత అభివృద్ధి సూచిక (సిసిడిఐ) విలువను బట్టి అభివృద్ధిలో సాపేక్షంగా హైదరాబాద్ మొదటిస్థాయిలోను, రెండోస్థానంలోను వుంది. పారిశ్రామికంగా ఆరోస్థానాన్ని, ఆర్థిక మౌలిక వసతులు, సామాజికమౌలిక వసతులు మరియు జనాభా వనర్ల పరంగా మొదటి స్థానాన్ని ఆక్రమించుకోగలిగింది.

వ్యవసాయరంగ పరంగా యిది పరిగణనలోకి తీసుకోకూడని జిల్లా అయినప్పటికి మిగిలిన నాలుగు రంగాల్లోని 18 కొలమానాల విషయంలో రాష్ట్ర సగటు కంటే అత్యంత (అనేక రెట్లు) అనుకూలతలను కలిగి వుండడం వల్ల యిది మిగిలిన 21 జిల్లాల కంటే ముందున్నదనే విషయాన్ని గమనించవచ్చు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Andhrapradesh+Abhivruddhi+Asamanatalu**

* * *